
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
మంగళవారం 15 అక్టోబర్ 2024 : పేజీలు 8

## కడప డీఎస్పీగా వెంకటేశ్వర్లు




కడప క్రైమ్, మేజర్‌న్యూస్: కడప డీఎస్పీగా వెంకటేశ్వర్లు నియమితుల య్యారు. ఆ మేరకు ఆయన సోమవారం బాధ్యతలు చేపట్టారు. కడప జిల్లా చక్రాయపేట పోలీస్ స్టేషన్ ఎస్సైగా రెండు పర్యాయాలు, సిద్ధవటం, లక్కిరెడ్డిపల్లి ఎస్ఐగా ఆయన పని చేశారు. పదోన్నతి మీద వెంకటే శ్వర్లు లక్కిరెడ్డిపల్లె సిఐగా పనిచేశారు. ఆ తర్వాత పదోన్నతులలో భాగంగా ఆయన కర్నూలు, అంతపురం, తిరుపతి ప్రాంతాల లో డీఎస్పీగా పనిచేశారు. సమర్ధవంతమైన అధికారిగా పనిచేసిన వారిలో వెంకటేశ్వర్లు ఒకరు. విధుల నిర్వహణలో నిక్కచ్చిగా వ్యవహరించడంలో ఆయనకు ఆయనే సాటి అని పోలీసు వర్గాల్లో చర్చ నడుస్తోంది. అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలించుట లోనూ, అరాచక శక్తులను అణచివేయడం లోదిట్టగా వెంకటేశ్వర్లకు పేరు ప్రఖ్యాతులు ఉన్నాయి. రాజకీయాలకతీతంగా విధులు నిర్వహించడంలో ఆయన ప్రత్యేకత ఉంది. మట్కా, జూదము, బెల్టుషాపుల నిర్వహణ, ఇసుక అక్రమ రవాణా, ఎర్రచందనం అక్రమ రవాణా వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలను సమర్థవంతంగా ఎదుర్కోవడం ఆయన నిబద్ధతకు నిదర్శనం. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే ఎంతటి స్థాయి వారైనా చర్యలు తీసుకోవడంలో ఆయన వెనుకంజ వేయలేదనే వాదన బలంగా వినవోస్తోంది. అనుభవం ఉన్న అధికారిగా వెంకటేశ్వర్లు కడప డీఎస్పీగా ప్రజలు స్వాగతిస్తున్నారు.



# ‘కొనుగోలు’కు కొత్త భాష్యం

నిర్మాణంలో ఉన్న కళ్యాణమండపం

### రాజంపేట రెవెన్యూలో... సమాంతర ప్రభుత్వం



**బడా వ్యక్తుల అవినీతి భాగోతంపై కథనం - 2**


- ❖ భూమి కొంటే డబ్బు మొత్తం కట్టాలి, అధికారులను కొంటే వడ్డీ చాలు
- ❖ బోగస్ లేఅవుట్ క్రమబద్ధీకరణకూ కుదిరిన బేరం
- ❖ రాజంపేట శివార్లలో, హైవే పక్కన 34 ఎకరాలను 22ఏ నుంచి తొలగించాలని ఏపీఐఐసీ అడ్డగోలు సిఫారసులు
- ❖ ఆమోదముద్ర వేసిన ఐఏఎస్ ఆఫీసర్
- ❖ హక్కు లేకున్నా అనుభవిస్తున్న కబ్జాదారులు
- ❖ దర్జాగా నడుస్తున్న కాలేజీలు, జోరుగా సాగుతున్న కళ్యాణ మండపం పనులు

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ రాజంపేట ప్రాంతానికి చెందిన రెవెన్యూ రిటైర్డ్ ఉద్యోగి “కొనుగోలు” అనే పదానికి కొత్త భాష్యం చెప్పాడు. అదేమిటంటే.. అత్యంత విలువైన భూమి కొనాలంటే అది ప్రభుత్వ భూమి కాకుండా ఉండాలి. చెరువు, అడవి కొనలేం, వేరెవరిదైనా అయితే అమ్మడానికి వాళ్లు ఒప్పుకోవాలి.. పైగా డబ్బంతా కట్టేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. అదే అధికారులను కొనేస్తే తనకు నచ్చిన భూమి తాను కోరుకున్న వారి పేరు మీద వచ్చేస్తుంది. ఎవరు అడ్డం చెప్పినా ఆ అధికారులకే చెప్పాలి. కోర్టుకెక్కితే ఒక పట్టాన తెగదు. కాబట్టి నూటికి 90 శాతం సమస్య అనేదే ఉండదు. మిగిలిన పది శాతం సమస్య తలెత్తినా చివరివరకూ తట్టుకుని పోరాడేవారు ఒక శాతం కూడా ఉండరు. సక్సెస్ రేటు ఇంతగా ఉంది కాబట్టే ఆ రిటైర్డ్ ఉద్యోగి ఈ రూటు ఎంచుకున్నాడు. ఆ రూట్లో ఎన్నో సక్సెస్‌లు చూసిన ఆయన బోయినపల్లెలో తాను వేసుకున్న అక్రమ లేఅవుట్‌ను సక్రమం చేసుకునేందుకు ఇద్దరు అత్యున్నత స్థాయి అధికారులను తనదైన శైలిలో అడ్డదిడ్డంగా కొనేశాడు. అబద్ధాలు, అర్ధ సత్యాలతో ఒక నివేదిక తయారు చేసి తాను కొనేసిన ఏపీఐఐసీ ఉన్నతాధికారికి పంపేశాడు. ఆయన తనకెంత పని తగ్గిపోయిందనుకుంటూ ఆ ఫైలుపై సంతకం పెట్టేసి ఐఏఎస్ ఆఫీసరుకు పంపించాడు. ఆయన ఆమోదముద్ర వేసేశాడు. నిషేధిత జాబితాలో నిబ్బరంగా ఉన్న ఆస్తులు బిక్కుబిక్కుమంటూ బయటకు వచ్చాయి. కొనుగోలులో కొత్త లెక్కలు చూసి పాతికేళ్ల కిందట అవాక్కయిన భగవంతుడు అప్పటికిగానీ తేరుకోలేకపోయాడు. తన ప్రియభక్తుడైన అన్నమయ్య (108 అడుగుల విగ్రహం) ను కూడా తాకట్టు పెట్టి లోన్లు తీసుకోవాలనే స్కెచ్ రెడీ అయిపోవడం చూసి ఆగ్రహించాడు. శాసన వ్యవస్థ కళ్లు గప్పి, కార్యనిర్వాహక వ్యవస్థతో దాగుడుమూతలు ఆడుకుంటున్న ఆ రిటైర్డ్ ఉద్యోగి తయారు చేసిన ఫైల్‌ను బయటకు రప్పించాడు. ప్రజాస్వామ్యంలో మరో రెండు మూలస్తంభాలైన న్యాయ, మీడియా వ్యవస్థలలో ఉన్నవారికి దానిని చేర్చి విషయాన్ని వీధికెక్కించాడు. దీంతో ఐఏఎస్ ఆఫీసర్ ఆ ఫైల్లో ఉన్న ముఖ్యమైన కొన్ని 4లో

# మండలాభివృద్ధికి సమన్వయంతో పని చేయాలి

## సర్వ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి

చెన్నూరు, మేజర్‌న్యూస్: మండల సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి సమన్వయంతో పని చేయాలని కమలా పురం శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు.సోమవారం మండల పరిషత్ సభ భవనంలో ఎంపీపీ చీర్ల సురేష్ బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సర్వ సభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామాన్నీ క్షుణ్ణంగా పరిశీలించి అక్కడున్న ప్రజలకు ఏ సమ స్యలు ఉన్నాయో వాటిని గుర్తించి సకాలంలో పూర్తి చేసినప్పుడు అభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన అన్నారు.మండల అభివృద్ధికి నాలుగు కోట్ల రూపాయల పనులకు నిధులు మంజూరయ్యాయని వాటితో అభివృద్ధి పనులు చేయాలనీ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్ద డానికి అధికారులు కృషి చేయాల న్నారు.రామనపల్లిలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం త్వరగా చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.బోగస్ పింఛన్లు తొలగించి అర్హులకు పెన్షన్లు అందే విధంగా చూడాలని ఎంపీడీవోకు తెలిపారు. హార్టికల్చర్ పై గ్రామస్థాయిలో రైతు లకు అవగాహన కల్పించాలన్నారు.చెన్నూరు కొత్తరోడ్డు వద్ద డ్రైనేజీ,బస్సు షెల్టర్ ల నిర్మాణ పనులు త్వరగా 8లో



# ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి

### పోలీస్ అధికారులకు ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశం



కడప క్రైమ్ మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి జిల్లా ఎస్పీ గారు నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు . సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు డిఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తులు

కడప సిటి, మేజర్‌న్యూస్: సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రాష్ట్రవ్యాప్తంగా 5050 మంది ఎస్సీ, ఎస్టి అభ్యర్థులకు ఎస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్ల పోస్టుల కోసం డీఎస్సీలోఇచ్చే ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులు చేసుకోవాలని కడప అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సి.లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. టెట్ అర్హత కలిగి ఉండి, వార్షిక ఆదాయం రూ2.50 లక్షల లోపు ఉన్న ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు ఈనెల 21వ తేదీ లోపు జ్ఞానభూమి వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 27న స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మెరిట్ లిస్టు ప్రకారం ఉచిత డీఎస్సీ శిక్షణ తీసుకునేందుకు ఎంపిక చేయబడతారన్నారు. మరిన్ని వివరాల కోసంwww.jnanabhumi.ap.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

# పల్లెల్లో పడకేసిన పారిశుధ్యం

### పట్టించుకోని అధికారులు



తొండూరు, మేజర్‌న్యూస్ : పల్లెల్లో పారిశుధ్యం పడకేసింది. ఎక్కడ పడితే అక్కడ మురుగునీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. మురుగు కాలువలో మట్టి చెత్త పూడుకపోయి ఇళ్లల్లోని నీరు రోడ్లపై నిలిచిపోయి నీటిగుంతల ను తలపిస్తున్నాయి. పట్టించుకోవాల్సిన అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు పల్లెలవైపు కన్నెత్తి చూడడం లేదు. వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ,మలేరియా వంటివి వ్యాపిస్తాయని ప్రజలు ఆందోళన చెందుతున్నార్ను మండలంలోని పలుగ్రామాల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. గ్రామంలో నడి మధ్యలో మురికిగుంత ఏర్పడింది. గ్రామంలో మురుగుకాలువలు లేకపోవడంతో ఇళ్లల్లోని నీరు అక్కడకు వచ్చిచేరి మురికి కూపంగా మారి దోమలకు ఆవాసకేంద్రంగా మారాయి. ఇళ్లల్లోని వర్షపునీరు కూడా చేరడంతో దుర్వాసన వెదజల్లుతోంది. పలుమార్లు సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటికీ సమస్యను పరిష్కరించలేదు. గత ఏడాది వర్షాకాల సీజన్‌లో పలువురు సీజనల్ వ్యాధుల బారినపడుతున్నార్ను పారిశుధ్య పనులు చేపట్టడంలో అధికారులు కూడా విఫలమయ్యారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.


# గ్రామీణ అభివృద్ధి లక్ష్యం

### పల్లె సీమను అన్ని రంగాల్లో అభివృద్ధి



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:గ్రామీణ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి పేర్కొన్నారు. పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా మల్లెపల్లి పంచాయతీలోని ఎంపీపీ స్కూల్ కాంపౌండ్ వాల్ శ్రీరామ్ నగర్ లోని సిసి రోడ్లు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె సీమలను అన్ని రంగాలలో అభివృద్ధి అభివృద్ధి చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పల్లె పండుగల్లో వీధి దీపాలు సిసి రోడ్లు పారిశుద్ధ్యం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంగ మునిరెడ్డి, పంచాయతీరాజ్ ఇంచార్జ్ సుధీర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమణ తెలుగుదేశం మండల నాయకులు మేకల సుధాకర్, నాగయ్య సచివాలయం సిబ్బంది, ఉపాధి సిబ్బంది, గ్రామ ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# పంచాయతీలకు మహార్దశ



వేంపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంలో పంచాయతీలకు మహార్దశ పట్టనున్నట్లు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో పంచాయతీలను గాలికి వదిలేసి, అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. 15వ ఆర్థిక సంఘం సిఫార్సు మేరకు కేంద్ర పంచాయతీ రాజ్ నుంచి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ స్థానిక సంస్థలకు రూ.988.77 కోట్లు విడుదల చేసిందన్నారు. ఈనెల 20వ తేదీ వరకు పల్లెపండుగ పేరుతో గ్రామీణ పంచాయతీల్లో అభివృద్ధి పనులకు నిధుల ద్వారా శంకుస్థాపన చేస్తారన్నారు. అలాగే మహాత్మా గాంధీ ఆశయాలకు అణుగుణంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడుగులు వేస్తున్నారన్నారు.

# దమ్మన్నపల్లెలో పల్లె పండుగ కార్యక్రమం



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల మండలం దమ్మనపల్లి గ్రామపంచాయతీ నందు సోమవారం పల్లె పండుగ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రమణారెడ్డి, పంచాయతీరాజ్తేఏఈ సుబ్రహ్మణ్యం, ఏపీఓ రవీంద్రనాథ్ రెడ్డి కార్యదర్శి హరి కృష్ణ, టి ఏ మల్లేశ్వర్ రెడ్డి ,దమ్మనపల్లి సర్పంచి సురేంద్ర, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు తోట బ్రహ్మయ్య దమ్మనపల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తోట జనార్ధన్ మాజీ ఎంపిటిసి పిన్నం వెంకటయ్య పిన్నం రమణయ్య యాసం రమణయ్య పసుపులేటి వెంకటరమణ దేవి రెడ్డి నాగేంద్ర పిన్నం ప్రసాదు సచివాలయ సిబ్బంది మద్దేశ్వర్ ప్రశాంత్ మహేష్ యోనా రాజు రవి ప్రజలు పాల్గొన్నారు.

# బ్రాందీ షాప్ చోరి దొంగ అరెస్ట్



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలో కదిరి రింగ్ రోడ్డులో ఉన్నటువంటి బ్రాందీ షాప్‌లో గత నెలలో జరిగిన చోరీ రెండవ దొంగను అరెస్టు చేసి అదుపులోకి తీసుకోవడం జరిగిందని అర్బన్ సీఐ జీవన్ గంగానాథ్ బాబు పేర్కొన్నారు. సోమ వారం పత్రిక ముఖంగా తెలియజేస్తూ వారు మాట్లాడుతూ బ్రాందీ షాప్ చోరి మొదటి దొంగను అరెస్టు చేసి కోర్టు హాజరు పరచడం జరిగిందని, రెండవ దొంగ అయినా అలెగ్జాండరు పులివెందుల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాల వద్ద సంచరిస్తూ ఉండడంతో వారికి వచ్చిన సమాచారం మేరకు దొంగను పట్టుకొని అతని వద్ద నుండి ఒక లక్ష రూపాయలు రికవరీ చేసినట్లు పత్రికా ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నారాయణ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బొందలకుంట గ్రామంలో పల్లె పండుగ



ముద్దనూరు, మేజర్‌న్యూస్: గ్రామపంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా, ముద్దనూరు మండలంలోని బొందల కుంట గ్రామంలో, పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ముద్దనూరు ఎంపీడీవో ముకుందా రెడ్డి తెలిపారు. ముద్దనూరు తహసిల్దార్ వరద కిషోర్, ఈవోపి ఆర్‌డి వీరభద్రుడులు హాజరైన ఈ కార్యక్రమంలో బొందల కుంట గ్రామపం చాయతీ సర్పంచ్ మునీశ్వరి, ఎంపిటిసి సభ్యుడు వెంకటసుబ్బయ్య బొందులకుంట గ్రామపంచాయతీలో 9.30 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్లు నిర్మించేందుకు భూమి పూజ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ఏ, వెలుగు ఏపీఎం, పశువైద్యాధికారి, ఉపాధి సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

# పల్లె పండుగ వారోత్సవాలలో సిసి రోడ్లకు భూమి పూజ చేసిన ఎంపీడీవో



కలసపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొరకు పలు అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే ప్రారంభించి ప్రజలకు అనేక సౌకర్యాలు కల్పించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగ ఆయన తనయుడు మంత్రివర్యులు నారా లోకేష్ ప్రత్యేక కృషితో కలసపాడు మండలంలోని పలు గ్రామాల్లో పనులు చేపట్టేందుకు మండలంలోని పిడుగుపల్లె గ్రామపంచాయతీ లోని అక్కిసిద్దుపల్లె ముద్దం వారి పల్లె పిడుగుపల్లె గ్రామాలలో సోమవారం ఎంపీడీవో మహబూబ్ బీ పనుల ప్రారంభానికి శ్రీకారం చుట్టి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. సిమెంటు రోడ్లు డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయత్ ఏ.ఈ. రవికుమార్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఎపిఓ శివ శంకర్ రెడ్డి ఈసి సచివాలయ సిబ్బంది టిడిపి నాయకులు పట్టాభిరెడ్డి, నారాయణరెడ్డి చిరంజీవి గ్రామపంచాయతీ టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## కన్నుల పండుగలా విజయదుర్గాదేవి శోభాయాత్ర

### ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని కోటవీధి నందు ఏర్పాటు చేసిన విజయదుర్గా దేవి మహోత్సవాలు అట్టహాసంగా ముగిశాయి. నవయుగ స్వర్ణకార సంఘం, మదనపల్లె జ్యువలరీస్ అసోసియేషన్ ఆధ్వర్యం లో పదిరోజులపాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనం తరం ఆదివారం రాత్రి శోభాయాత్రతోపాటు నిమజ్జనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషాకి 20వ వార్డు కౌన్సిలర్ పచ్చిపాల తులసి,సీనియర్ నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారిలు శాలువా, పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే స్వయంగా అమ్మవారు ఉన్న వాహనాన్ని నడిపి భక్తులను ఉల్లాసపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్ణకారులు ఎంతో భక్తిశ్రద్ధలతో దసరా ఉత్సవాలు నిర్వహించారన్నారు. అమ్మవారి ఆశీస్సులతో వారి వ్యాపారాలు పుష్కలంగా జరగాలని ఆకాం క్షించారు. అనంతరం కౌన్సిలర్ తులసి రామకృష్ణ మాట్లాడుతూ అమ్మవారి శోభాయాత్రకు ఎమ్మెల్యే హాజరుకావడం ఆనందంగా ఉందన్నారు. ఈ వేడుకలను జయప్రదం చేసిన స్వర్గకార సంఘం సభ్యులు, భక్తులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాల్లో మళ్లీ కొత్త వెలుగులు

### పోతు గుంట రమేష్ నాయుడు



రాజంపేట, మేజర్‌న్యూస్ పల్లె పండగతో గ్రామాలలో కొత్త వెలుగులు వస్తున్నాయి అని పోతుగుంట రమేష్ నాయుడు తెలియజేశారు. రాజంపేటలోని స్వగృహంలో బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామాల్లో మళ్లీ కొత్త వెలుగులు చిగురిస్తున్నాయి. ఐదేళ్లుగా దూరమైన అభివృద్ధికి ఇప్పుడు రెక్కలొస్తు న్నాయి. ప్రజలు కోరుకున్న అభివృద్ధి పనులు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అందించిన 15వ ఆర్థిక సంఘం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు మొత్తంగా రూ.4,500 కోట్లు కూటమి ప్రవృతం వెచ్చిస్తుందని వారన్నారు. పల్లెల రూపురేఖలు మార్చేందుకు, గ్రామాల ఆర్థిక పరిపుష్టికి ఈ నిధులు దోహదం చేస్తాయనడం లో సందేహం లేదు. ఇది మంచి ప్రభుత్వం అనేందుకు పల్లెపండుగే నిదర్శనం. గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్న గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్‌కి ధన్యవాదాలు తెలిపారు.

## మద్యం దుకాణాలకు ముగిసిన లాటరీ ప్రక్రియ

### ఎక్సైజ్ సీఐ భీమలింగ

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లె పాట్టణం,రూరల్లో మద్యం షాపులు దక్కించుకున్న వారి వివరాలను మదనపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ భీమలింగ సోమవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్బనులో 10 షాపులకుగాను మొత్తం 235,రూరల్ 4కి మొత్తం 93మంది దరఖాస్తు చేశారన్నారు. అన్నమయ్య కలెక్టర్ చామకూరి శ్రీధర్ రాయచోటిలో లాటరీ తీయగా షాపు 63ను యుంగంధర్, 64 వెంకటాచలపతి, 65 రామచంద్ర, 66 రెడ్డిప్రసాద్, 67 రాజారెడ్డి, 68-69ఇందిర,70 అనిల్ కుమార్, 71యువ రాజేంద్ర, 72 రాధచౌదరి,రూరల్‌లో 73 రెడ్డి ప్రసాద్,74-76 కె.దామోదర్ దక్కించుకున్నట్లు సీఐ తెలిపారు. ప్రభుత్వం నిబంధనల మేరకు వీరికి మద్యం షాపులు నిర్వహించుకునే సర్వహక్కులు లభిస్తాయన్నారు.

## రాజంపేట పట్టణంలో 8 మద్యం షాపులు



రాజంపేట, మేజర్ న్యూస్ : రాజంపేట పట్టణంలోని ఎనిమిది మద్యం షాపుల డ్రా పూర్తయినట్టు రాజంపేట ఎక్సైజ్ సిఐ మల్లికా సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. షాపులను దక్కించుకున్న వారు వీరే 24- చప్పిడి రఘురాం రెడ్డి, 25- తరిగోపుల సంజీవ రావు, 26- షాపు సివి ప్రసాద్, 27- జి.సునీల్ కుమార్ రాజు, 28- దగ్గుబాటికుమార్, 29- పి. హరి కుమార్ రెడ్డి, 30- ఎం.శ్రీనివాస్, 31వ మన్నూరు బాలకృష్ణ డీప్ ద్వారా మద్యం షాపులను కైవసం చేసుకోవడం జరిగింది.

## పల్లెలకు మహర్దశ ఎంపీడీవో శివరామిరెడ్డి



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం పంచా యతీ వారోత్సవాలు పల్లెపండుగలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టా త్మకంగా చేపట్టిన ఈశాన్య గ్రామమైన రాజు గుంట పంచాయతీ చింతల చిలక గ్రామంలో పది లక్షల రూపాయల వ్యయంతో సిమెంట్ రోడ్డుకు భూమిపూజ చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో శివ రామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తూ పనిచేస్తున్నారని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ విస్తరణ అధికారి ఏఈపిఆర్ గుత్తి జగదీష్ కుమార్ ఉపాధి హామీ ఏపీవో చంద్రకళ గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ముక్కా రూపానంద రెడ్డి



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ (రూరల్) రైల్వేకోడూరు నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలను పాటించాలని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తెలిపారు. సోమవారం రైల్వేకోడూరు రాఘవరాజపురం టిడిపి కార్యాలయం నందు విలేకరులతో మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులను దృష్టి లో ఉంచుకొని ప్రజలు జాగ్రత్తలు పాటించి వారి వారి ప్రాణాలను రక్షించుకోవాలని అన్నారు. రాష్ట్ర విపత్తు సంస్థ తెలియజేస్తున్న సమాచారం మేరకు ఏటి పరివాహక ప్రాంతాలలో ఉన్న ప్రజలు జాగ్రత్తలు పాటించాలని రాత్రి వేళల్లో వర్షం వస్తున్న సందర్భంలో జాగ్రత్తలు వహించి, ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఇటీవల విజయవాడలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొన్ని సూచనలను, సలహాలను ప్రజలకు తెలియజేస్తున్నారని ఆయన ఆలోచన మేరకు నియోజకవర్గంలో ఉన్న ప్రజలు కూడా జాగ్రత్తగా మసులు కోవాలని తెలిపారు. వాతావరణం లోని పెను మార్పులు కారణంగా మూడు రోజులుగా వర్షాలు పడతాయని తెలిసిన సందర్భంలో ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని ముక్కారూపానందరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నిర్వహణ రహిత ట్రాన్సుఫార్మర్ అంశంపై గెస్ట్ లెక్చర్



రాజంపేట, మేజర్ న్యూస్ అన్నమాచార్య యూనివర్సిటీ, రాజంపేటలో సోమవారం ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో న్యూక్లియర్ ప్రయోజనాలుకోసం నిర్వహణ రహిత ట్రాన్సుఫార్మర్ అనే అంశంపై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాసులు రెడ్డి బార్క్ (బాబాఅటామిక్ రీసెర్చ్‌సెంటర్) సైంటిస్ట్ కల్పకం, చెన్నై వారు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూక్లియర్ విద్యుత్ ప్లాంట్‌లో ఉపయోగించే నిర్వహణ రహిత ట్రాన్సుఫార్మర్‌కు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంపార్టెన్స్ ఆఫ్‌ట్రాన్స్ ఫార్మర్ ఇన్ మోడరన్ పవర్ సిస్టమ్స్, అడ్వాంటేజస్ ఆఫ్ ట్రాన్స్‌ఫార్మర్ అండ్ రియల్ టైమ్ ప్రాబ్లమ్స్ ఇన్‌ట్రాన్స్‌ఫార్మర్ ఆపరేషన్ గురించి విద్యార్థులకు క్లప్తంగా వివరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్.మల్లికార్జునరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, వైస్‌చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎం.పద్మలలిత, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో ముగిసిన నవరాత్రి ఉత్సవాలు

### ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జహా



మదనపల్లె, మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పర మేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అట్టహాసంగా ముగిశాయి. ఇందులో భాగంగా చివరి రోజు అమ్మవారు ధనలక్ష్మి ఆలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ముగింపు వేడుకలకు ఎమ్మెల్యే షాజహాన్ భాష ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏటా అనవాయితీగా జరిగే దసరా వేడుకల్లో భాగంగా ఈ ఏడాది కూడా కన్యకా పరమేశ్వరి ఆలయంలో భక్తిశ్రద్ధల నడుమ జరిగాయి. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా జీవించాలన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓం ప్రకాష్ మాట్లాడుతూ ఆర్య వైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దసరా వేడుకలు కన్నుల పండుగలా జరిగాయన్నారు. ఈ ఉత్సవాలు ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు. భక్తులందరికీ అమ్మవారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగిందన్నారు. నవరాత్రి ఉత్సవాలను జయప్రదం చేసిన భక్తులు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రామిశెట్టి కృష్ణ (కమలామద్రి), ఆర్యవైశ్య సంఘం కులబాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లాలో భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, మేజర్ న్యూస్ : జిల్లాలో ఈనెల 14, 15, 16 తేదీల్లో భారీ వర్షాలు పడుతున్న సందర్భంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థ, విపత్తు నిర్వహణ శాఖ అధికారులు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం, జరగకుండా నియంత్రణ చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని అతిభారీ వర్షాలు పడే ప్రాంతాలలో ప్రజలకు ముం దస్తుగా సమాచారం ఇచ్చి వారిని అప్రమత్తం చేయాలన్నారు. ప్రజల మొబైల్ ఫోన్లకు భారీ వర్షాలపై మెసేజ్ పంపి అలర్ట్ చేయాలన్నారు. వర్షాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. వరద ప్రవాహాల సమా చారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. వర్షాల వల్ల వాగులు, వంకలు పొంగే అవకాశం ఉన్నందున అధికారులంతా అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి అధికారి కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టేలా సిద్ధంగా ఉండాలని తెలిపారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి



రాయచోటి,మేజర్ న్యూస్ రాష్ట్ర రవాణా, యువ జన క్రీడా శాఖ మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి లిపల్లె పండుగ వారోత్సవాలులి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం నుంచి అన్నమయ్య జిల్లాలో భారీ వర్షం పడుతున్నప్పటికీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పలు అభివృద్ధి కార్య క్రమాలలో పాల్గొంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్లు నిర్లక్ష్యానికి గురైన గ్రామాల అభివృద్ధికి నేడు లిపల్లెపండుగలి కార్య క్రమం ద్వారా గ్రామాలలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా 4,500 కోట్లతో 30వేల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందన్నారు. దీంతో పలు గ్రామాలలో సందడి వాతావరణం నెలకొం దన్నారు. రాబోయే ఐదు సంవత్స రాలలో గ్రామాలలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధి దీపాలు, మంచి నీటి సమస్య పరిష్కరించి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

## వరద బాధితులకు అండగా మిట్స్ యాజమాన్యం

### మంత్రికి విజయ భాస్కర్ చౌదరి రూ.19 లక్షల చెక్కు అందజేత



కురబలకోట,మేజర్ న్యూస్ : వరద బాధితులకు అన్నమయ్య జిల్లా, మదనపల్లె సమీపంలోని మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) యాజమాన్యం అండగా నిలిచింది. విజయవాడ వరద బాధితుల కోసం కళాశాలలోని అధ్యాపకులు, యాజమాన్యం కలిసి రూ.19 లక్షలను పోగు చేసి సీఎం సహాయనిధికి అందజేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్. విజయ భాస్కర్‌చౌదరి తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మానవ వనరులు అభివృద్ధి,ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖ మినిస్టర్ నారా లోకేష్‌కు చెక్కును అందజేశారు. కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు తమవంతు సహాయంగా వరద బాధితుల సహాయార్థం అందించినట్లు విజయ భాస్కర్ చౌదరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాల కారణంగా సంభవించిన వరదల కారణంగా విజయవాడ, లోతట్టు ప్రాంతాలు అపార నష్టం వాటిల్లి చాలా కుటుంబాలు సర్వం కోల్పోవడం బాధాకరమన్నారు. మిట్స్ కరస్పాండెంటును మంత్రి లోకేష్ అభినందించారు.

## ప్రతిష్టాత్మకంగా పల్లె పండుగ వేడుకలు

### ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ (రూరల్) రాష్ట్ర ఉమ్మడి ప్రభుత్వం రాష్ట్రంలో పల్లె పండుగ వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నదని వీటి ద్వారా గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులు ఏర్పాటుకు చేసుకోవచ్చని ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ అన్నారు. సోమవారం మండలంలోని కొత్త కోడూరు ప్రాంతము నందు దాదాపు 30 లక్షలు రూపాయలు విలువతో సిమెంట్ రోడ్డును నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా టిడిపి ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి పాల్గొన్నారు. నియోజకవర్గంలో అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉంటూ ప్రజాసేవకు కట్టుబడి గ్రామీణ ప్రాంతాలలో పల్లె పండుగ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన కళ్యాణ్ ప్రజాసేవ చేయాలని దృక్పథంతో అన్ని నియోజకవర్గాలలో పల్లె పండుగ వేడుకలను నిర్వహిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ఈ కార్యక్రమంలో ప్రజలు అవసరమైన వసతులు ను పొందవచ్చని వారు పేర్కొన్నారు. ఇది ఒక పండుగ వాతావరణంలో ప్రజలు ఎక్కడికి వెళ్లిన నీరాజనాలు అర్థిస్తున్నారని ఆయన తెలిపారు.

## అడవిని తలపిస్తున్న అక్కమ్మ చెరువు కట్ట



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండల కేంద్రం సమీపంలో మల్లయ్య కొండ రహదారిలో గల అక్కమ్మ చెరువు కట్ట ముళ్ళ చెట్లు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి ఆడవిని తలపిస్తోంది. అక్కమ్మ చెరువు కట్ట మీదుగా గత ప్రభుత్వం మల్లయ్య కొండ బస్సు కట్టమీదుగా ఆర్టీసీ బస్టాండ్ చేరుకునేది. నేడు అక్కమ్మ చెరువు కట్టకు ఇరువైపులా కంప చెట్లు పెరిగిపోయి కనీసం మనుషులు వెళ్లడానికి సైతం వీలు లేకుండా అటవీ ప్రాంతాన్ని తలపిస్తోంది. ఈ చెరువు కట్టపై విస్తరించిన కంపచెట్లను ఉపాధి హామీ పథకం ద్వారా తొలగించి కట్ట వెడల్పు చేస్తే మల్లయ్య కొండ ఆర్టిసి బస్సు సులువుగా తంబళ్లపల్లి సచివాలయం మీదుగా ఆర్టీసీ బస్టాండ్ చేరుతుందని స్థానికులు తెలిపారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి



గాలివీడు, మేజర్‌న్యూస్ గాలివీడు మండలం, అరవీడు హరిజనవాడలో సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందంర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలు" రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. నేడు శంకుస్థాపనలు చేసిన పనులన్నీ వచ్చే సంక్రాంతి పండుగలోగా పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కంపు కొడుతున్న మురికి నీటి కాలువలు



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలో మురికి నీటి కాలువలు కంపు కొడుతున్నాయి. నూతనంగా నిర్మించిన మురికి నీటి కాలువలు పైకప్పులు లేక పాదచారులు ఫీవర్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తంబళ్ల పల్లెలోని సాలివీధి, మసీదు వీధితో పాటు పలు వీధుల్లో పిచ్చి మొక్కలు ఏర్పుగా పెరిగి దోమలు ఉధృతం అవుతున్నాయి. దీనికి తోడు మురికినీటి కాలువలు సైతం మురుగు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. రాగి మాను రచ్చ వద్ద, ఆర్టీసీ బస్టాండ్‌కు వెళ్లే రహదారి, కోనేరులో, పలుచోట్ల పిచ్చి మొక్కలు పెరిగిన పట్టించుకునే నాధుడు కరువయ్యారు. దోమల ఉధృతితో తంబళ్లపల్లె మండల కేంద్రంలో పలువురు అనారోగ్యం పాలవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్మించిన కాలువలపై మూతలు వేసి మురికి నీటి కాలవుల శుభ్రం చేసి పిచ్చి మొక్కలను తొలగించి దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# 'కొనుగోలు'కు కొత్త భాష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఆస్తులను కోరుకున్నోళ్ల పేరిట చూపుతూ తిరిగి 22ఏ లో చేర్చేశాడు.

### ఇంతకీ ఆ ఫైల్లో ఏముంది?

బోయినపల్లె వద్ద మన్నూరు, తాళ్లపాక రెవెన్యూ గ్రామాల్లో ఉన్న 34.46 ఎకరాల్లో పరిశ్రమలు పెట్టిన పారిశ్రామికవేత్తలు ఆ భూములు 22ఏ లో ఉన్నందువల్ల లోన్లు రాక ఇబ్బంది పడుతున్నారని, అందువల్ల వాటిని నిషేధిత జాబితా లోంచి తొలగిస్తే పారిశ్రామిక ప్రగతి పరుగులు పెడుతుందని ఆ ఫైల్ సారాంశం. (ఆ భూములు, విస్తీర్ణం వివరాలు... మన్నూరు సర్వే నెంబర్ 47/2లో 2.35 ఎకరాలు, 52/1లో 6.08, 52/5లో 7.45 ఎకరాలు, 53/1లో 11.03, 53/3లో 3.29, 54/2లో 2.41, 54/4లో 0.14 ఎకరాలు, తాళ్లపాక సర్వే నెంబర్ 1076/4లో 0.35, 1076/10లో 1.36 ఎకరాలు).


### ఎమ్మార్వో, ఆర్డీవో నివేదికలు బుట్టదాఖలు

22ఏ లోంచి తీసేయాలని "పారిశ్రామికవేత్తలు", ఏపీఐఐసీ కోరిన సర్వే నెంబర్లలోని ఏ ఒక్క భూమి కూడా వాళ్లది కాదని ఎమ్మార్వో, ఆర్డీవో ఆ ఐఏఎస్ ఆఫీసరుకు స్పష్టమైన నివేదికలు పంపారు. ప్రభుత్వం ఏపీఐఐసీకి భూములు ఇవ్వనప్పటికీ వాళ్లు పొజీషన్ సర్టిఫికెట్లు ఇచ్చిన విషయాన్ని కూడా తెలియజేశారు. అయితే ఆ ఆఫీసర్ వారి నివేదికలను బుట్టదాఖలు చేసి అక్రమార్కులు కోరిన సర్వే నెంబర్లను 22ఏ లోంచి తీసేశాడు.

| Sl.No. | Name of the Village | Sy.No. | Extent in Acres | Classification | Date on possession taken |
|---|---|---|---|---|---|
| 1 | Mannur Village, Rajampet Mandal | 47/2 | 2.35 | Govt., land | 19.11.2007 |
| | | 52/1 | 6.08 | Govt., land | 27.10.1987 |
| | | 52/5 | 7.45 | Govt., land | |
| | | 53/1 | 11.03 | Govt., land | |
| | | 53/3 | 3.29 | Govt., land | |
| | | 54/2 | 2.41 | Patta land | 27.10.1986 |
| | | 54/4 | 0.14 | Patta land | |
| 2 | Tallapaka Village, Rajampet Mandal | 1076/4 | 0.35 | Govt., land | 19.07.1996 |
| | | 1076/10 | 1.36 | Govt., land | 14.05.2008 |
| | | Total: | 34.46 | | |

### అన్నమయ్య థీం పార్కునూ వదల్లేదు

మన్నూరు రెవెన్యూ గ్రామంలోని 53వ సర్వే నెంబరులో ఉన్న 15 ఎకరాలు రెవెన్యూ 1బిలో టీటీడీ భూమేనని వస్తున్నా 22ఏ లోంచి తీసేశాడు. విషయం రచ్చకెక్కడంతో ఆ సర్వే నెంబర్లలో కొంత భూమిని ఏపీఐఐసీ ఓ కాలేజీకి అమ్మేసిందని చూపుతూ తిరిగి 22ఏ లో చేర్చాడు. వాళ్లు అక్కడ కళ్యాణ మండపం కడుతున్నారని కూడా నిషేధిత జాబితాలో పేర్కొన్నారు. ఆశ్చర్యం ఏంటంటే 2023లోనే 22ఏ లోంచి తీసేశారు. 2023లోనే మళ్లీ



ANDHRA PRADESH INDUSTRIAL INFRASTRUCTURE CORPORATION LIMITED
(Govt. of A.P undertaking )
O/o ZONAL MANAGER: INDUSTRIAL ESTATE: KADAPA-516 004
Fax& Ph:Off:08562-244520 :e-mail:zm.kad.apiic@nic.in

APIIC
The Future is Here

K.SREENIVASA MURTHY, B.Tech.,
ZONAL MANAGER

Lr.No.ZO/APIIC/KDP/Rajampet/2014/2235 Date:01.12.2022

To,
The District Collector,
Annamayya District,
Rayachoty,
Andhra Pradesh.

Sir,

Sub:- ZO – APIIC Ltd., Kadapa - Annamayya District – Rajampeta Division – Rajampeta Mandal – Mannur Village – APIIC filed through Mee-Seva for deletion of Patta and Govt., land in Sy.Nos.52/1, 53 & 47/2 extent 21.38 Acres, 15.31 Acres and 2.35 Acres totaling 39.04 Acres in Mannur Village and Sy.No.1076/10 extent 1.36 Acres in Tallapaka Village of Rajampet Mandal from the prohibition list under section 22 A (1) (b) – Detailed report –Submitted – Regarding.

ఎక్కించారు. ఈ మధ్యలోనే ఈ రిజిస్ట్రేషన్ చేయించారట. రిజిస్ట్రేషన్, కళ్యాణ మండపం అన్నీ నిబంధనలకు అనుగుణంగా ఉంటే మళ్లీ 22ఏ లో చేర్చాల్సిన అవసరం ఏంటనేది ప్రశ్న. మరో విషయం ఏమిటంటే డిగ్రీ కళాశాల, వ్యవసాయ కళాశాల భవనాలు కూడా ఈ సర్వే నెంబర్లోనే ఉన్నాయి. ఇదిలా ఉంటే ఆ రిజిస్ట్రేషన్లే జరగలేదని రాజంపేట సబ్ రిజిస్ట్రార్ చెబుతుండటం కొసమెరుపు.

### ఐఏఎస్ ఆఫీసర్ సరైనోడై ఉంటే...

ఈ భూములు తమవి కానప్పటికీ తమవని, పరిశ్రమలు నడుపుతున్నామని అబద్ధాలు చెప్పి ఫైల్ తనదాకా పంపినందుకు "పారిశ్రామికవేత్తలపైనా", వాళ్లతో గడ్డి తిని తప్పుడు ఫైలును తనకు సిఫారసు చేసినందుకు ఏపీఐఐసీ అధికారులపైనా క్రిమినల్ కేసులు పెట్టి జైల్లో తోయించేవాడు.

### ఈ చర్యలు శిక్షార్హం కాదా?

1) కనీసం రూ.200 కోట్ల విలువ చేసే భూములకు సంబంధించి ఏ హక్కులు లేకుండానే వాటిని 22ఏ నుంచి తీసేయమని ఏపీఐఐసీ ఉన్నతాధికారి ఐఏఎస్ ఆఫీసరుకు సిఫారసు చేయడం.

2) ఆ ప్రపోజల్ పెట్టినోళ్ల మీద, అందుకు వెన్నూదన్నుగా ఉన్న ఏపీఐఐసీ అధికారుల మీద ఆ ఐఏఎస్ ఆఫీసరు క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సింది పోయి ఆ పని చక్కబెట్టడం.

3) 53 సర్వే నెంబర్లో అన్నమయ్య థీం పార్కు(టీటీడీ) ఉన్నప్పటికీ కనీసం అడంగల్ కూడా చూడకపోవడం, ఎమ్మార్వో, ఆర్డీవో నివేదికలను కాలదన్నడం.

4) ఏపీఐఐసీ వాళ్లు తమదిగాని భూమికి అనుభవించుకోపో అని పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడం.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

## ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి



చెన్నూరు, మేజర్‌న్యూస్ : గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కమలాపురం శాసనసభ సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు.మండలంలోని రామనపల్లి గ్రామంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా సిసి రోడ్ల నిర్మాణానికి ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ ద్వారా 80 లక్షలతో మంజూరైన సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి స్థానిక టిడిపి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలోని అభివృద్ధి పనులకు,మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా రామనపల్లి గ్రామ పంచాయతీలో పర్యటించినప్పుడు రామనపల్లి గ్రామ ప్రజలు రోడ్డు బాగాలేక రాకపోకలకు అవస్థలుపడుతున్నామని తన దృష్టికి తేవడంతో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే ఇచ్చిన హామీ మేరకు సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ తాడిగొట్ల వెంకట సుబ్బారెడ్డి (బుజన్న),ఉప సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి,టీడీపీ మహిళా నాయకురాలు అర్.శ్రీలక్ష్మి,రాష్ట్ర రైతు నాయకులు గుమళ్ళ మల్లికార్జున రెడ్డి,బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి,జిల్లా అధికార మన్నూరు అక్బర్,రాజశేఖర్ రెడ్డి, ఐటీడీపి ఛాంపియన్ యమల మణికంత, బడిగించల మురళి,కత్తి లక్షుమయ్య,మీరాసి రమేష్, ముండ్ల నరసింహారెడ్డి, సర్పంచ్ స్వప్నిక, ఎంపిటిసి వెంకట సుబ్బమ్మ, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం సురక్షితమైన రవాణా మార్గం

## రోడ్డు నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరణ - శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి





వల్లూరు, మేజర్‌న్యూస్ : అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం విద్యార్థుల కోసం సురక్షితమైన రవాణా మార్గం అని ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వల్లూరు కస్తూర్బా పాఠశాలకు వెళ్లే రహదారిలో 10 లక్షల నిధులతో మెటల్ రోడ్డు నిర్మాణానికి శిలా ఫలకం ఆవిష్కరించిన కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు, వల్లూరు మండలంలో అన్ని విధాల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తామన్నారు, స్థానిక అభివృద్ధికి ప్రాధాన్యమిస్తామని పాఠశాల సౌకర్యాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తామన్నారు, విద్యార్థుల కోసం సురక్షితమైన రవాణా మార్గం కోసం శిలా ఫలకం విస్కరించడం జరిగిందన్నారు, రెండున్నర కోట్ల రూపాయలు నిధులతో ఉపాధి హామీ పథకం కింద వల్లూరు మండలంలో అభివృద్ధి పనులు అని అన్నారు, అధికారులు రోడ్డు నిర్మాణ పనులు తొందరగా పూర్తి చేసి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని ఆదేశించారు, అనంతరం కస్తూర్బా పాఠశాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర రెడ్డి, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ ఇందిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, ఎంపీడీవో రఘురాం, దోమ అసిస్టెంట్ పిడి నాగరత్నమ్మ, ఏపీడి సోమశేఖర్ రెడ్డి, ఎంఈఓ లీలమ్మ, ఏపీఎం పూర్ణిమ, ఏపీఓ సుధారాణి, ఈఓపిఆర్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, వీఆర్వో కాజా, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ నసీం మునిషా, టీడీపీ నాయకులు ఎల్లప్ప గారి రామచంద్రారెడ్డి, మదన్మోహన్ రెడ్డి, చిట్టిబాబు, సురేష్, మధుసూదన్ రెడ్డి, విశ్వనాథ్, చెన్నారెడ్డి, ఓబులేష్ యాదవ్, వెంకటసుబ్బయ్య యాదవ్, ఇసుకపల్లి వెంకట సుబ్బారెడ్డి కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆది, ఇన్‌చార్జ్ భూపేష్ రెడ్డి



జమ్మలమడుగు రూరల్,మేజర్‌న్యూస్: జమ్మలమడుగు నియోజకవర్గం మైలవరం మండలం మైలవరం గ్రామంలో పల్లె కార్యక్రమంలో సుమారు కోటి రూపాయలతో సిమెంట్ రోడ్లను ప్రారంభించే కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్చార్జి భూపేష్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గం అభివృద్ధికి సాయి శక్తులకు కృషి చేస్తానని, రైతులకు పంటలకు నీరు ప్రజలకు తాగునీరు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసామని తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధిలో పారిశ్రామిక అభివృద్ధి, విద్యా వైద్య రంగంలో ఉచిత వైద్య మెగా శిబిరాలు ఏర్పాటు చేసి నియోజకవర్గ ప్రజలకు అన్ని సందర్భాల్లో అందుబాటులో ఉంటామని తెలియజేశారు. అనంతరం జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి భూపేష్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అభివృద్ధికి ఎప్పటికీ పాటుపడుతుందని తెలియజేశారు. కార్యకర్తలకు, ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉండి అభివృద్ధి పథంలో నడిపించడానికి తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడు కృషి చేస్తున్నారని తెలియజేశారు.

# ఉద్యోగుల కుటుంబ సంక్షేమానికి ఎస్ఎంఎస్ అండగా నిలుస్తుంది

## ఎస్ఎంఎస్ ప్రతినిధి ఖలీల్ సౌదాగర్



పులివెందుల, మేజర్‌న్యూస్: యురేనియం అనుసంధాన సంస్థ ఎస్ ఎంఎస్‌లో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి కుటుంబ సంక్షేమానికి ఎస్ఎంఎస్ అన్ని విధాల సహాయ సహకారాలు అందించి అండగా నిలుస్తుందని ఎస్ఎంఎస్ సీఈవో ఖలీల్ సౌదాఘర్ పేర్కొన్నారు. ఎస్ఎంఎస్ కంపెనీలో గత కొన్ని సంవ త్సరాలుగా పనిచేస్తూ ఉన్న వేముల గ్రామానికి చెందిన కృష్ణ కిషోర్ ఉద్యోగి తండ్రి శ్రీనివాసచార్యులు ఇటీవల అనారోగ్య కారణంగా పలు శస్త్ర చికిత్సలు చేయిం చుకుని విశ్రాంతి పొందుతుండగా విషయం తెలుసుకున్న ఎస్ఎంఎస్ సీఈవో ఖలీల్ సౌదాగర్ తన సిబ్బందితో కలిసి శ్రీనివాసచార్యుని పరామర్శించి వారి కుటుంబానికి మనోధార్యాన్ని అందిస్తూ సంస్థలో పనిచేసే ప్రతి ఉద్యోగి కుటుంబ సంక్షేమానికి ఎస్ఎంఎస్ సంస్థ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా విపత్కర పరిస్థితుల్లో కంపెనీ తరఫున సహాయ సహకారాలు అందించి అండగా నిలిచిన ఖలీల్ సౌదాగర్ కి కృష్ణ కిషోర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఎస్ సిబ్బంది కిషోర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సిమెంట్ రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న నాగిసెట్టిపల్లె ఎస్సీ కాలని ప్రజలు

## గత 30 సం..గా సిసి రోడ్డుకోసం ఎదురు చూపు



బ్రహ్మంగారిమఠం, మేజర్ న్యూస్: బ్రహ్మంగారి మఠం మండలం నాగిసెట్టిపల్లి ఎస్సీ కాల నిలో గత 30 సంవత్సరాలుగా సి సి రోడ్డు లేక గ్రామంలోని ప్రజలు ఇబ్బంది పడుతూ జీవనం కొన సాగిస్తున్నారు, నాగిసేట్టి పల్లె ఎస్సీ కాలనిలో నాలుగు వీదులు ఉండగా గతంలో 20 సంవత్సరాల ముందు మూడు వీదులకు మాత్రమే సి.సి రోడ్లు వేసి వది లేశారు, అప్పటి నుండి, ఇప్పటి వరకు మిగిలిన ఆ ఒక్క రోడ్డుకు సిసి రోడ్డు వేయకపోగా, గతంలో వేసిన సిసి రోడ్లు వర్షాలకు నీరు చేరి గుంతలు పడి పాడైపోయాయి, కాబట్టి నాగిశెట్టిపల్లె సిసి రోడ్లు వేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీలకు ఎంపికైన విశ్వాజ్యోతి స్కూల్ విద్యార్థి



జమ్మలమడుగు రూరల్ మెజర్ న్యూస్: అక్టోబర్ 16 నుండి 20 వరకు జరగనున్న జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీలకు విద్యార్థులు ఎంపిక ఇవ్వడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ మారెడ్డి పత్రిక సమావేశం నిర్వహించారు. మా పాఠశాల విద్యార్థి ఉన్నత స్థాయి పోటీలకు సాధించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. మా పాఠశాలకు చెందిన విద్యార్థి కారం వరుణ్ సాధించడం ఉన్నత స్థాయిలో ప్రతిభ చూపడం చాలా గర్వకారణంగా ఉందని ప్రధానోపాధ్యాయురాలు పరిమళ తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విశ్వ జ్యోతి స్కూల్ విద్యార్థులు ఆటల్లో ప్రతిభ ఇంకా మెరుగుపరచడానికి కావలసినటువంటి క్రీడా పరికరాలు, సౌకర్యాలు పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసిందని తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇప్పట్ల గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం

లింగాల, మేజర్‌న్యూస్ : లింగాల మండలంలోని ఇప్పట్ల గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో చేతుల మీదుగా ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లకు భూమి పూజ నిర్వహించారు. అలాగే ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 14 నుండి 20వ తేదీ వరకు పల్లె పండుగ కార్యక్రమం ప్రతి పంచాయతీలలో వారోత్సవాలు జరుగుతుంటాయన్నారు. ఈవోపీఆర్డి ఫ్లోరెన్స్ ఫెబి, మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగం గా ప్రజలతో మమేకమై వారికి ఏఏ పనులు కావాలో ఆపనులు గుర్తించి, అలాంటివి, చేపించడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల అధికారులు, పంచాయతీ సెక్రటరీ సురేష్ కుమార్, ఉపాధి హామీ సిబ్బంది,



టిడిపి నాయకులు ఓబుల్ రెడ్డి, మనోహర్ రెడ్డి, సచి వాలయ సిబ్బంది, ఫీల్డ్ ఫీల్డ్ అసిస్టెంట్, బాబు, ఇప్పట్ల గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# వికసిత భారత్‌లో ఆకలి కేకలా?

**– ఇది దేశానికే సిగ్గుచేటు – డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి**



వేంపల్లె, మేజర్‌న్యూస్: వికసిత భారత్ లో ఆకలి కేకలా? అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన వేంపల్లె విలేకరులతో మాట్లాడుతూ ఒకవైపు ప్రధాని మోడీ వికసిత భారత్ అంటే మరోవైపు దేశంలో ఆకలి కేకలు వినిపించడం దురదృష్టకరమన్నారు. 2024 ఆకలి సూచీలో మొత్తం 127 దేశాల్లో భారత్ 105వ స్థానంలో ఉందన్నారు. దేశ పొరుగున ఉన్న బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక మనకంటే మెరుగైన స్థానంలో ఉన్నాయన్నారు. దేశంలో 13.7 శాతం మంది పోషకాహార లోపంతో ఉన్నారన్నారు. ఇది దేశానికే సిగ్గుచేటు అని తులసిరెడ్డి ఆవేదన చెందారు. వట్టి మాటలు కట్టిపెట్టి గట్టి మేల్ తలపెట్టవోయ్, గురజాడ సూక్తితో స్ఫూర్తిని పొంది దేశంలో ఆకలి కేకలు వినపడకుండా, పోషకాహార లోపం లేకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ సూచిస్తోందన్నారు.

**విత్తన కొరత లేకుండా చూడాలి..**

రాష్ట్ర ప్రభుత్వం విత్తన సరఫరా దారులకు పాత బకాయిలు వెంటనే చెల్లించాలని, రబీలో బుడ్డశెనిగ విత్తనాల కొరత లేకుండా చూడాలని తులసిరెడ్డి కోరారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో బుడ్డశెనిగ ప్రధాన పంట.. ఇప్పటికే రబీ సీజన్ ప్రారంభమైందని, విత్తనాల కొరత తీవ్రంగా ఉందన్నారు. ఒక్క కడప జిల్లాలోనే 82261 హెక్టార్లలో(రబీ సీజన్) బుడ్డశెనిగ వేస్తారన్నారు.

# కడపలో అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం మార్కింగ్ విజిట్

కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్: కడప నగరంలో సోమవారం అదనపు కమిషనర్ కే. రాకేష్ చంద్రం మార్నింగ్ విజిట్‌లో చేశారు. ఇందులో భాగంగా నాగరాజుపేట, జడ్పీ ఆఫీస్, మరియు ఎరుముక్కపల్లి ప్రాంతాలను శానిటేషన్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. నాగరాజుపేటలో ముందుగా కార్మికుల హాజరు పట్టికలను పరిశీలించారు. అనంతరం, కార్మికులు అందరూ తమకు కేటాయించిన యూనిఫార్మ్ ధరించడం, వర్షం కారణంగా వారికి ఇచ్చిన రైన్ కోట్స్‌ను ఉపయోగించడం కోసం తగిన చర్యలు తీసుకోవాలని సానిటరీ సెక్రటరీకి ఆదేశించారు. జిల్లా పరిషత్ కార్యాలయం పరిసరాలలో ఉన్న అన్నా క్యాంటీన్ చుట్టూ ప్రాంతం పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని కార్మికులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం, ఇన్‌చార్జి సెంటర్ ఇన్‌స్పెక్టర్ సునీల్, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**జనసేన పార్టీ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్**



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : మండలంలోని తిప్పలూరు గ్రామములో పల్లె పండుగ కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గ జనసేన పార్టీ కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్ పాల్గొని, తిప్పలూరు సర్పంచ్ అంబటి పార్వతమ్మ కలిసి సీసీ రోడ్డు కి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామ సభల్లో చేసుకున్న తీర్మానాలు కార్యరూపం దాల్చనున్నయని, రూ.4500 కోట్లతో 30 వేల పనుల్ని చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. 500 కిలోమీటర్ల మేర బీటీ రోడ్లు, 3వేల కి.మీల సిమెంట్ రోడ్లను నిర్మించనున్నట్లు తెలిపారు. కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో, మన జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు మంచి చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రగతి పరుగులు పెడుతోందంటూ జగదీష్ పేర్కొన్నారు. ఈ కార్క్రమంలో ఎంపిడిఓ రమణయ్య, అంబటి కృష్ణారెడ్డి, ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# ఎపి జెన్ కో కార్మికుల సమస్యలను పరిష్కరించండి

**ముఖ్యమంత్రికి పోస్ట్ కార్డు ద్వారా వినతి**



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : ఎపి జెన్‌కోలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల దీర్ఘకాల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వచ్చేనిమిత్తం ఏపీ ఎలెట్రిసిటీ వర్కర్స్ యూనియన్ పిలుపులో భాగముగా సోమవారం డాక్టర్ ఎంవిఆర్ ఆర్టీపీపీ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు తమ సమస్యల మీద రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకి భారీగా పోస్ట్ కార్డ్స్ రాసి పంపించారు. ఈ సందర్భముగా ఎపి ఎలెట్రిసిటీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస సుబ్బిరెడ్డి ఆర్టీపీపీ ప్రాంతీయ అధ్యక్ష అధ్యక్ష, కార్యదర్శులు గంగయ్య పుల్లారెడ్డిలు మాట్లాడుతూ ఎపి జెన్ కో కాంట్రాక్టు కార్మికుల్లో అనేక మంది 15 నుండి 20 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని అన్నారు ఎక్కువ శాతము శాతము అన్ స్కిల్డ్ లోనే ఉన్నారని పనిలో వారు మంచి అనుభవము కలిగి ఐటిఐ, డిగ్రీ , డిప్లొమో తదితర విద్యార్హతలు ఉన్నప్పటికీ అన్ స్కిల్డ్ వేతనాలు ఇస్తున్నారని అన్నారు. ఎపి ట్రాన్స్ కో, డిస్కోమ్లో మాత్రమూ ఐటి ఐ ఉన్న కార్మికులకు స్కిల్డ్ వేతనాలు ఇస్తున్నారని కానీ ఎపి జెన్‌కో లో విద్యార్హతలు ఉన్న ఆన్ స్కిల్డ్ లోనే ఉన్నారని కార్మికులకు తక్కువ వేతనాలు ఇవ్వడం అన్యాయమని ఆవేదనను వ్యక్తం చేశారు . ఒకే రాష్ట్రములో కొన్ని విద్యుత్ సంస్థల్లో ఒక మాదిరిగా ఎపి జెన్ లో ఒకలా గ్రేడ్ ఇవ్వడం అన్యామన్నారు.పర్మనెంట్ ఉద్యోగులతో సమానంగా కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని ఉద్యోగులకు సీనియారిటీ మేరకు పదోన్నతి ఉంటుందని కానీ కాంట్రాక్టు కార్మికులకు 15, 20 ఏళ్ళుగా పనిచేసిన ఎలాంటి ఎదుగూబొదుగూ లేదని కార్మికుల గ్రేడ్స్ లో మార్పులు చేయాలనీ డిమాండ్ చేశారు. ఇతర డిమాండ్లు కూడా పరిష్కరించాలన్నారు.. ఈ సమస్యల మీద ఎపి జెన్ కో యాజమాన్యముకు అలాగే శాసన సభ్యులకు, విద్యుత్ మంత్రికి అనేక పర్యాయాలు వినతిపత్రాలు ఇచ్చిన ఫలితము లేకపోవడంతో ముఖ్యమంత్రి దృష్టికిక పోస్ట్ కార్డ్స్ ద్వారా కార్మికుల సమస్యలు తీసుకురావడానికి పోస్ట్ కార్డు రాసే కార్యక్రమానికి పిలుపుఇచ్చామన్నారు. ముఖ్యమంత్రి స్పందించుతారని ఆశాభావం వ్యక్తము చేశారు .ఈ కార్యక్రమములో వెంకట రమణ , రాజు , వెంకటయ్య , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నరాల ఆదిలక్షుమ్మ నేత్రదానం



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణం పార్నపల్లి రోడ్ లోని కోతి సమాధి సమీపంలోని నరాల ఆదిలక్షుమ్మ (83 సంవత్సరాలు) సోమవారం మరణించడంతో ఆమె కుమారుడు హేమ శిఖరాల రెడ్డి, కోడలు అరుణ దేవి, కుమార్తెలు జయలక్షుమ్మ, లక్ష్మీదేవి, పద్మావతి, తులశమ్మ, అల్లుళ్ళు వెంకట రెడ్డి, రామ పుల్లారెడ్డి, రామ సుబ్బారెడ్డి, రామశేఖర్ రెడ్డి లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం వారికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన టెక్నీషియన్ హరీష్‌తో మృతురాలి ఇంటికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపినట్టు రాజు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన నేత్రదానం పై అవగాహన కలిగి 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చి అంధరహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు. మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోనివ్వకుండా దానం చేసేందుకు ప్రతి కుటుంబం అంగీకారం తెలిపి, చూపు కోల్పోయిన అంధులకు చూపు ఇచ్చి ఈ ప్రపంచాన్ని చూడటం ద్వారా మరణించిన తరువాత కూడా ఈ లోకాన్ని చూసే పుణ్యకార్యమైన ఈ నేత్రదాన కార్యక్రమం ప్రతి కుటుంబం ఒక సంప్రదాయం గా అలవరచుకోవాలన్నారు. ఈ సందర్బంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం అభినందనలు తెలిపారు.

# బ్రహ్మంగారిమఠంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే సహించం

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శివకుమార్ హెచ్చరిక**




బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ పుణ్యక్షేత్ర మైన బ్రహ్మంగారి మఠంలో విచ్చలవిడిగా బెల్టు షాపులు నిర్వహిస్తే సహించబోమని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ అన్నారు. సోమవారం బ్రహ్మంగారి మఠం మండలంలోని సుందరయ్య భవనంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ మండల కార్యదర్శి గోవిందస్వామితో కలిసి విలేకరులతో మాట్లాడుతూ మద్యపానం నిషేధించాల్సిన ప్రభుత్వాలు, మద్యం ఆదాయంతోనే ప్రభుత్వాలు నడపాల్సిన పరిస్థితికి రావడం అనేది చాలా సిగ్గుచేటని గత వైసిపి ప్రభుత్వం మద్యాన్ని నిషేదిస్తామని చెప్పి ప్రభుత్వమే మద్యం అమ్మకాలు చేపట్టిందని ప్రభుత్వ ఉపాధ్యాయులను మద్యం అమ్మకాల దగ్గర కాపలా పెట్టిందని వారు దుయ్యబట్టారు. నాసిరకం మద్యంతో ప్రజల ఆరోగ్యాలతో చలగాట మాడిందని వారు ఆరోపించారు. ప్రస్తుతం కూటమీ ప్రభుత్వం లాటరీ పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు మద్యం అమ్మకాలను అప్ప చెప్పుతుందని ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి మద్యం అమ్మకాలు వెళ్లడంతో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహించే అవకాశం ఉందని గత ప్రభుత్వంలో మండలానికి ఒక్క షాప్ మాత్రమే అనుమతి ఉండేదని ప్రస్తుతం రెండు షాపులకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని దీనిని అదనుగా తీసుకొని మండలంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే సహించబోమని వారు పేర్కొన్నారు. పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠానికి వివిధ రాష్టల నుండి పెద్ద ఎత్తున భక్తులు యాత్రికులు వస్తుంటారని బ్రహ్మంగారిమఠం లోని ఐదు రోడ్ల కూడలిలో మద్యం బాబులు చేస్తున్న హంగామా అంతా ఇంతా కాదని దీనివల్ల యాత్రికులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతమని పుణ్యక్షేత్రంలో విచ్చలవిడి బెల్ట్ షాపుల కారణంగా మఠం పవిత్రతను కోల్పోతుందని మద్యం దుకాణాలను చేజిక్కించుకున్న యజమానులు మఠం పవిత్రతను దృష్టిలో పెట్టుకొని బ్రహ్మంగారిమఠంలో బెల్ట్ షాపుల అమ్మకాలకు అవకాశం ఇవ్వకూడదని వారు విజ్ఞప్తి చేశారు. అలా కాకుండా ఆదాయం కోసం బెల్టు షాపులను ప్రోత్సహించే ప్రయత్నం చేస్తే ప్రజలతో కలిసి అడ్డుకుంటామని వారు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గోవింద స్వామి మండల కమిటీ సభ్యులు గండి సునీల్ కుమార్. మండల నాయకులు రాహుల్, భాస్కర్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# పెన్నా నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**సిఐ పురుషోత్తమ రాజు**



చెన్నూరు, మేజర్‌న్యూస్: తుపాను హెచ్చరిక నేపథ్యంలో మండల కేంద్రంతోపాటు ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు పెన్నా నదికి వరద పోటెత్తే పరిస్థితులు ఉన్నందున పెన్నా నది పరివాహక ప్రాంతం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెన్నూరు సీఐ పురుషోత్తం రాజు సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షం వస్తున్నపుడు విద్యుత్ స్థంభాలకు దూరంగా ఉండాలని,రైతులు విద్యుత్ మోటార్లు ఆన్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.నది పరివాహ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఎవరు కూడా పెన్నా నదిలోకి దిగవద్దని సూచించారు. తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో పెన్నా పరివాహక గ్రామస్తులు,గొర్రెల కాపర్లు, పాడి రైతులు,రైతులు,మత్స్యకారులు ఎవరు కూడా నదిలో దిగకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ముఖ్యంగా నది పరివాహక లోతట్టు పల్లెల ప్రాంతాల ప్రజలు పెన్నా నదిలోకి ఎవరి దిగవద్దని నదీ పరివాహ ప్రాంతాల్లో పెన్నా నదిలో సుడిగుండాలు, గుంతలు ఎక్కువ ఉన్నాయని నదిలో దిగి ప్రమాదాలు తెచ్చుకోవద్దని హెచ్చరించారు.ఎవరైనా హెచ్చరిక అతిక్రమించి నదిలో దిగితే చట్టరీత్యా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.పెన్నా పరివాహ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండి ఏదైనా సమస్య వస్తే అలాగే కొత్త వ్యక్తులు ఎవరైనా కూడా పెన్నా పరివాహ ప్రాంతాల్లో సంచరిస్తే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.

# దుర్గామాత చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### వైకాపా మదనపల్లె నియోజకవర్గం ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : దుర్గామాత ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా జీవించాలని వైకాపా మదనపల్లె నియోజకవర్గం ఇంఛార్జ్ నిస్సార్ అహ్మద్ అకాంక్షించారు.ఆదివారం రాత్రి కొత్తపల్లిలో జరిగిన దేవీ నవరాత్రుల ముగింపు ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.ముందుగా కొత్తపల్లి కన్వీనర్ మహేష్ బాబు ఆధ్వర్యంలో నిస్సార్ అహ్మద్‌కు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దేవీ నవరాత్రి ఉత్సవాలను ఏపిలో అత్యంత వైభవంగా జరుపుకుంటారన్నారు. ఇందులో భాగంగా మదనపల్లె నియోజకవర్గంలో ప్రజలు నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారన్నారు. అమ్మవారి చల్లని దీవెనలతో వర్షాలు బాగా కురిసి, పంటలు సమృద్ధిగా పండాలని తద్వారా ప్రతి ఇంట ఆనందం వెల్లి విరియాలని కోరుకున్నారు. అనంతరం మహేష్‌బాబు మాట్లా డుతూ ప్రతి ఏడాది అమ్మవారి ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీ అని, అదే స్ఫూర్తితో ఈ ఏడాది ఎంతో వైభవంగా ఈ ఉత్సవాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి వైకాపా ఇంచార్జి నిస్సార్ అహ్మద్ హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు. ఇందులో భాగంగా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి, పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## విద్యుత్ సమస్యలపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు



రాజంపేట, మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా రాజంపేటలో తుఫాను హెచ్చరికల నేపథ్యంలో తీవ్రమైన గాలులు, భారి వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున రాజంపేట డివిజన్ కార్యాలయం నందు విద్యుత్ శాఖ వారు విద్యుత్ సమస్యలపై కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆ శాఖ ఈఈ ఎన్ రాజ శేఖర్ రెడ్డి తెలిపారు. విద్యుత్ సమస్యలపై ఈ నెంబర్ కు 7382669890 సంప్రదించాలని కోరారు. ఈ కంట్రోల్ రూమ్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండండి

### మండల ఎస్సై చిరంజీవి

సిద్ధవటం మేజర్‌న్యూస్ : తుఫాన్ సమయంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నది పరివాహ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు పెన్నా నదిలోకి ఎవరు దిగవద్దని మండల ఎస్సై చిరంజీవి తెలియజేశారు మండల కేంద్రమైన సిద్ధ వటం పోలీస్ స్టేషన్లో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా లోతట్టు పల్లె ప్రాంతాల ప్రజలు పెన్నా నదిలోకి ఎవరు దిగవద్దని నదీ పరివాహ ప్రాంతాల్లో పెన్నా నదిలో సుడిగుండాలు గుంతలు ఎక్కువ ఉన్నాయని ప్రమాదాలు తెచ్చుకోవద్దని అతిక్రమించిన ఎడల చట్టరీత్యా చర్యలు తప్పవని ఆయన హెచ్చరికలు జారీ చేశారు ఇటీవలే సిద్దవటం లోకాజ్వే వద్ద పెన్నా నదిలో దిగి మఅత్యువాత పడ్డారని అలాంటి సంఘటనలు పునరావఅతం కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.

## దెబ్బతిన్న గృహాలు, పంటల సమాచారం తెలియజేయండి

### డిప్యూటీ తహశీల్దార్ మాధవీలత

సిద్ధవటం మేజర్‌న్యూస్ : సిద్ధవటం మండల పరిధిలోని 18 గ్రామపంచాయతీలో నివాసమున్న ప్రజలు తుఫాన్ కారణంగా దెబ్బతిన్న గృహాల వివరాలను సమాచారం వెంటనే తెలపాలని మండల డిప్యూటీ తాసిల్దార్ మాధవి లత అన్నారు. ఈ సందర్భంగా సోమవారం సిద్ధవటం మండల తాసిల్దార్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల నష్ట పోయిన గృహ నిర్మాణదారులు స్థానిక గ్రామ సచివాలయంలో విఆర్ఓ కు సమాచారం తెలపాలని ఆమె అన్నారు. వర్షాల కారణంగా పంట పొలాలు దెబ్బతిన్న ఎడల హార్టికల్చర్, అగ్రికల్చర్, డిపార్ట్మెంట్‌కు తెలియజేయాలని తెలియజేశారు.

## పల్లె పండుగకు రూ.32 లక్షలు మంజూరు

### ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలంలోని ఐదు పంచాయతీలలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సిసి రోడ్ల నిర్మాణానికి 32 లక్షలు మంజూరైనట్లు ఎంపీడీవో ఉపేంద్రరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన అధికారులతో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహణపై సమీక్ష జరిపారు. మండలంలోని తంబళ్లపల్లె పంచాయతీకి రెండు సిసి రోడ్లు, పరసతోపు, రెడ్డికోట పంచాయతీలకు ఒక్కొక్కటి, కోసువారిపల్లి, బాలిరెడ్డిగారిపల్లె పంచాయతీలకు రెండేసి సిసి రోడ్లు నాలుగు లక్షల చొప్పున 32 లక్షలు నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. మంగళవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ జయచంద్ర రెడ్డి సీసీ రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తిగా ఉపాధి హామీ 100 శాతం నిధులతో సంక్రాంతి లోపు పూర్తి చేయడానికి చర్యలు చేపడతామన్నారు. సీసీ రోడ్ల నిర్మాణాలు పటిష్టంగా ఉండేలా అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. సమీక్షలో పంచాయతీరాజ్ ఏఈ హరి నాథ్, ఏపిఓ అంజనప్ప, టెక్నికల్ అసిస్టెంట్లు రమణ, శేఖరమ్మ, నాగార్జున, సిబ్బంది రామచంద్ర, ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ : ఎంపీడీవో



తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ తుఫాను కారణంగా వర్షాలు పడుతున్నా యని పారిశుద్ధ్యంపై అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి అధికారు లను హెచ్చరించారు. సోమవారం ఆయన మండలంలోని పరసతోపు, తంబళ్లపల్లె సచివాలయాల పరిధిలోని పలు గ్రామాలను సుడిగాలి పర్యటన చేసి పారిశుద్ధ్యంపై ఆరా తీశారు. పారిశుద్ధ్యంతోపాటు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వైద్య సిబ్బంది ముందస్తుగా గ్రామా లలో ఇంటింటి సర్వేలు నిర్వహించి తేలిక పాటి జ్వరాలు వచ్చిన వెంటనే వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించాలని ఆరోగ్య సూత్రాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. గ్రామాలలో వీధిలైట్లు, మురికినీటి కాలువల శుభ్రం, క్లోరినేషన్, ఫాగింగ్ చేపట్టాలని సూచించారు. విధి నిర్వహణలో ఆలస్యం వహిస్తే సహించేది లేదని సచివాలయ సిబ్బంది అప్రమత్తం గా ఉండి ప్రజాసేవలో లీనం కావాలని కోరారు. మాజీ జెడ్పిటిసి రామచంద్ర, ఏఈ హరినాథ్, ఏపిఓ అంజనప్ప, ఇంజనీరింగ్‌అసిస్టెంట్ శేషాద్రి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు..

## పల్లె పండుగ ప్రారంభం




కలకడ మేజర్ న్యూస్ : పల్లె పండుగ కార్య క్రమం సోమవారం నుండి ప్రారంభమైనట్లు ఎంపీడీవో అబ్దుల్ రహీం పేర్కొన్నారు. మండలంలోని బాలయ్య గారి పల్లి పంచాయతీ నాయన వారిపల్లి, నాయనవారిపల్లి కొత్తపల్లి, కలకడ , బాటువారి పల్లి పంచాయతీ బిసి కాలనీలలో, ఆయా పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులచే సిసి రోడ్లు ఏర్పా టుకు శంకుస్థాపన చేసి ప్రారంభించినట్లు ఎంపీడీవో తెలిపారు. బాలయ్య గారిపల్లి పంచాయతీ నాయినివారిపల్లెలో సర్పంచ్ విశ్వనాథ నాయుడు చేతుల మీదుగా సిసి రోడ్డు నిర్మాణాలను ప్రారంభించినట్లు ఎంపీడీవో తెలిపారు. పల్లెల్లో నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమం ఆహ్లాదకరంగా ఆనంద దాయకంగా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయ ధ్వజ ప్రతిష్ట మహోత్సవం

రామాపురం మేజర్‌న్యూస్ : మండలంలోని నీలకంపేటలో మూడు శతాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన శ్రీ రామాంజనేయ స్వామి పురాతన ఆలయం ఇటీవల గ్రామస్తుల సమిష్టి కృషి వల్ల యువ నాయకుడు రావు సుబ్బారెడ్డి చొరవతో ఆలయం పునర్నిర్మాణం చేయడం జరిగింది. ఈ ఆలయంలో పంచలోహ హనుమ ఉత్సవమూర్తి ధ్వజ శిఖర ప్రతిష్ట ఈనెల 16న నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సోమ వారం నుండి పూజా ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం శ్రీరామదూత అభయ ఆంజనేయ స్వామి మూల ఉష్ణ మూర్తులకు అభిషేకాలు హోమాలు మంగళహారతి తీర్థ ప్రసాదాలు నిర్వహించడం జరుగుతుంది బుధ వారం ఉదయం శాంతి పూజ శిఖర యంత్ర ప్రతిష్ట నిర్వహించినట్టు నిర్వాహకులు తెలిపారు.

## మద్యం షాపులు ఆలయానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలి

### మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు



ఒంటిమిట్ట మేజర్ న్యూస్

మండల కేంద్రమైన ఒంటిమిట్టలో ఏర్పాటు చేస్తున్న మద్యం షాపులు శ్రీ కోదండ రామాలయానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేసే విధంగా ఎక్సైజ్ ఉన్నతాధికారులు షాప్ యజమానులకు ఆదేశాలు జారీ చేయాలని ఒంటి ఎట్ట మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లె .బొబ్బిలి రాయుడు సోమవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన సమావేశంలో మాట్లాడుతూ రెండవ అయోధ్యగా ఆంధ్ర భద్రాచలం ఏకశిలానగరం ఒంటి మిట్టగా శ్రీ కోదండ రామాలయం చరిత్రలోకి ఎక్కిందని రామాలయము అతి పురాతన చరిత్ర కలిగిన ఆలయముగా పేరు ప్రతిష్టలు సంపాదించుకొని తిరుమల తిరుపతి దేవస్థాన పర్యవేక్షణలో బాసిల్లుతోందని సాక్షాత్తు శ్రీ కోదండరామ స్వామి త్రేతాయుగంలో సతీ సోదర సమేతంగా ఈ ప్రాంతంలో సంచరించాడన్న సాక్షాలు ప్రతి ఒక్కరికి సాక్షిభూతంగా నిలుస్తున్నాయని అటు వంటి పరమ పావనమైన ఒంటిమిట్ట అనడి పుణ్యక్షేత్రంలో మద్యం షాపులు నెలకొల్పడం సమంజసం కాదని అన్నాడు. ప్రధానంగా ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం తెలుగు రాష్ట్రాల్లో ఒక గుర్తింపు సంపాదించుకుందని భారత దేశంలోని ప్రాచీన కోదండ రామాలయాల కట్టడాల్లో ఒంటిమిట్ట కోదండ రామాలయం సైతం గుర్తింపు సాధించిందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజలే కాకుండా తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, రాష్ట్రాల ప్రజలే కాకుండా పరదేశీయులు కూడా కోదండ రామస్వామి దర్శనార్థం ఒంటిమిట్టకు వస్తున్న నేపథ్యాలు కలిగి ఉన్నాయని అంతటి గుర్తింపు పొందిన కోదండరామస్వామి సన్నిధిలో బ్రాందీ షాపులు ఏర్పాటు చేసినట్లయితే మాయని మచ్చ ఏర్పడుతుందని భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని వాటిని దృష్టిలో పెట్టుకుని ఒంటిమిట్టలో ఏర్పాటు చేసే బ్రాందీ షాపులను రెండు కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేసే విధంగా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి కొణిదల. పవన్ కళ్యాణ్ కు దేవాదాయ శాఖ మంత్రికి వినతి పత్రాలను సమర్పించడం జరిగిందని అన్నారు. కడప చెన్నై ప్రధాన రహదారిలో శ్రీ కోదండరామ స్వామి ఆలయం ఒంటిమిట్ట ఉండడంతో భక్త జన సమూహానికి మందుబాబుల వల్ల ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవలసిన బాధ్యత అధిష్టానానికి ఎక్సైజ్ అధికారులకు ఉందన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

ఖాజీపేట మేజర్ న్యూస్ మండల కేంద్రమైన కాజీపేట లోని మూలవారి పల్లె గ్రామానికి చెందిన మల్లెల.బాల గంగయ్య తండ్రి గంగయ్య 40 సంవత్సరాలు ఆయినా 12-10 -2024 తారీకున రాత్రి పది గంటల సమయంలో తన ఇంటి వెనుక వైపు వెల్లి మద్యంలో పురుగుల మందు కలుపుకొని తాగడంతో కడప పట్టణంలోని రిమ్స్ ఆస్పత్రికి తరలించారని 13-10-2024వ తేదీన రాత్రి రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మల్లెల. బాలగంగయ్య మృతి చెందారని సోమవారం రోజు మృతుడు తండ్రి గంగయ్య ఫిర్యాదు మేరకు ఖాజీపేట పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు

# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళ లాంటివి

## రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





లక్కిరెడ్డిపల్లె, మేజర్ న్యూస్ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళలాంటివనీ, అధికారులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం లక్కిరెడ్డిపల్లి మండల సమావేశ భవనంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... లక్కిరెడ్డిపల్లి మండలం గతంలో అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనకబడి ఉందని ఇక్కడున్న అధికారులు ప్రజాప్రతిని ప్రతి ఒక్కరూ సమన్వయంతో రాజకీయాలకతీతంగా పని చేయాలన్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రం ఏర్పడినప్పటికీ ఇక్కడ మౌలిక వసతులు సరిగా లేవని త్వరలో ప్రతి కార్యాలయానికి అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. రాయచోటి నియోజకవర్గంలోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్న మండెం ఈ ఆరు మండలాలలో మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఇకనుంచి కొత్తగా మంజూరయ్యే ఇళ్లకు ప్రభుత్వం 4000 రూపాయలు ఇంటి నిర్మాణానికి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో నియోజకవర్గం లోని అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందజేయడం జరుగుతుం దన్నారు. గతంలో ఉద్యోగాలు లేక ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మ హత్యలు చేసుకున్న పరిస్థితులు ఉన్నాయని నేడు రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా 16,437 టీచర్ పోస్టులు పారదర్శకంగా భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను నివారించేందుకు చర్యలు చేపడుతుందన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో 100 అన్నా క్యాంటీన్లు రెండో విడతలో 75 అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. దీంతో దినసరి కూలీలు, పరిశ్రమలలో పనిచే వారికి అనుగుణంగా అన్న క్యాంటీన్లలో రూ.5కే ఉదయం ఇడ్లీ. పూరి,ఉప్మా, పొంగల్, చట్నీ, సాంబార్, లంచ్- డిన్నర్‌లో అన్నం, కూర, పప్పు, సాంబార్, పెరుగు, పచ్చడి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వమని అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు సుస్థిరమైన పాలన అందించేందుకు సహకరించాలన్నారు. రాబోయే దీపావళికి గతంలో ఇచ్చిన మాట ప్రకారం పేదలకు మూడు సిలిండర్ల పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు.

మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గతంలో రాజధాని ఏదో ప్రజలకు అర్థం కాని పరిస్థితి ఉండేదని నేడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి రాజధానిగా ముఖ్యమంత్రివర్యులు అమరావతి అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి రాయలసీమ ప్రాంతాన్ని రతనాలసీమగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, తహసిల్దార్ లక్ష్మీ ప్రసన్న, ఎంపీడీవో రెడ్డయ్య, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి



కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్: కడప నగరంలోని గాంధీ పాఠశాలలో సోమవారం ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె అక్కడి సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయన భోజన పథకం తీరుపై ఆరా తీశారు. అలాగే స్కూల్లో ఉన్న సమస్యలు విద్యార్థులను అడిగి తెలుసుకుని అడిషనల్ కమిషనర్ ను తక్షణమే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ ఇంచార్జి రంజిత్, 20 డివిజన్ ఇంచార్జ్ మోహన్ రెడ్డి, 21వ డివిజన్ ఇంచార్జ ఐఫై బాబు, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలాభివృద్ధికి సమన్వయంతో పని చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



చేపట్టాలని అలాగే శేషయ్య గారి పల్లి,చెన్నూరు బ్రిడ్జి పైన వీధి లైట్లు లేవని,పాత టోల్ ప్లాజా వద్ద వీధిలైట్లు లేవని అక్కడ భారికేడ్లు పెట్టాలని టోల్ ప్లాజా అధికారులకు సూచించారు.సోషల్ ఆడిట్ పక్కగా నిర్వహించాలని ఏపీఓ కు సూచించారు.పిహెచ్ సి లో మిగిలిన పనులు త్వరగా పూర్తి చేసి అప్పగించాలని తెలిపారు. బుడాయిపల్లి సమీపంలో కల్వర్ట్ ద్వారా నీరు పోకుండా పొలాల్లో నిలిచి చాలా ఇబ్బందులు పడుతున్నామని తమ సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకి వినతి పత్రాన్ని ఇచ్చారు.వారి సమస్యను త్వరగా పరిష్కరించాలని సంబంధిత ఏఈకి ఎమ్మెల్యే సూచించారు.విద్యుత్ సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఏఈకి సూచించారు.స్వయం సహాయక సంఘాల మహిళలకు స్వయం ఉపాధి పై అవగాహనా కల్పించాలన్నారు. సీఎం చంద్రబాబు వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పొలం పిలుస్తుంది కార్యక్రమం పై గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని ఏఓకు సూచించారు.అనంతరం ఆయా శాఖల అధికారులు మండలంలో వారు సాధించిన ప్రగతిని సభకు చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి,ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు,డిప్యూటీ తహసీల్దార్ వెంకట రమణ,మండల ఉపాధ్యక్షులు చిన్నా,ఈఓపిఆర్డీ సురేష్ బాబు,అధికారులు విద్యుత్ ఏఈ రామలింగారెడ్డి,ఎంఈఓ గంగిరెడ్డి,ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ ఉమామహేశ్వర్ రెడ్డి,పిఆర్ ఏఈ మల్లికార్జున రావు,ఏపియం వెంకటేష్,డాక్టర్ చెన్నారెడ్డి,కేసి కెనాల్ ఏఈ గంగిరెడ్డి,వ్యవసాయ అధికారిని శ్రీదేవి,ఏపీఓ శైలజ,సి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ సాగరి కుమారి,ఐసీడీస్ సూపెర్వైజర్లు పలు శాఖల అధికారులు,ఎంపిటిసిలు,అన్ని పంచాయతీల సర్పంచులు, సచివాలయ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం

## పల్లె పండుగ పంచాయతీ వార్షికోత్సవాలలో బీటెక్ రవి




పులివెందుల, మేజర్‌న్యూస్ : గ్రామాలలో అభివృద్ధి పనులే లక్ష్యంగా కూటమి ప్రభు త్వం శ్రీకారం చుట్టడం జరిగిందని వాటిలో భాగంగా పల్లె పండుగ పంచాయితీ వార్షికోత్స వాల్లో బీటెక్ రవి పాల్గొన్నారు. ఆగస్టు 23న నిర్వహించిన గ్రామసభల్లో తీసుకున్న తీర్మానాలకు అనుగుణంగా,పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకా రం చుట్టిన అక్టోబర్ 14 నుండి 20 వరకు పల్లె పండుగ,పంచాయతీ వార్షికోత్సవాల్లో భాగంగా పులివెందుల మండలంలోని ఎర్రిపల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో ముఖా ముఖిగా బీటెక్ రవి మాట్లాడుతూ గ్రామీణ కుటుంబాలకు నివాసం ఉంటున్న గ్రామాల్లో ఏడాది లో కనీసం వంద రోజులు వేతన ఉపాధి కల్పించడం సుస్థిర ఆస్తులు ఏర్పాటు చేసి జీవనో పాదులు మెరుగుపరచడం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ముఖ్య ఉద్దేశమని ఈ చట్టం ద్వారా ఉపాధి వేతన దారులకు కల్పించిన హక్కులను అమలు చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధికారులు, ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# చేతి కొచ్చిన వరిపంట వర్షార్పణం ఆందోళనలో దళిత రైతు

## మా కుటుంబాన్ని ఆదుకోండి దళిత రైతు విజ్ఞప్తి



కలసపాడు, మేజర్ న్యూస్: ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి భూమిని తయారు చేసుకుని అందరి మాదిరి గా నేను కూడా భూమాతను నమ్ముకొన్న సింగరాయ పల్లె గ్రామానికి చెందిన దళిత రైతు ఓసూరి ప్లారేన్స్ సర్వే నెంబరు 25 నందు 3.19 ఎకరాలు సాగులోకి తెచ్చుకొని తన భూమిలో వరి పంట సాగు చేసుకున్న ప్పటికి పంట సాగు చేసి కొన్నప్పటి నుంచి వ్యయ ప్రయాసలు పడి భూమాతను నమ్ముకొన్న దళిత కుటుంబం ఇటీవల కురిచిన వర్షానికి చేతికందిన వరి పంట ప్రకృతి వల్ల చేతి కొచ్చిన వరిపంట వర్షార్పణం కావడం తో దళిత రైతు కుటుంబం విదిన పడటం తో పేద దళిత రైతుకుటుంబం భారీగా పెట్టుబడి పెట్టే నప్పటికీ చేతికంది వచ్చిన పంట వర్షాలకు పూర్తిగా నెలపలై పూర్తిగా నష్టపోయిన కుటుంబం విడిన పడకుండా ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరుతున్నారు.

# విపత్తు సమయాలలో సేవలు అందిస్తాం

## పులివెందుల మున్సిపల్ కమిషనర్

పులివెందుల, మేజర్న్యూస్ ప్రస్తుతం రాష్ట్రములో నెలకొన్న భారీ వర్షము కారణముగా పులివెందుల పట్టణ ప్రజలకు మునిసిపాలిటీ వారు తెలియచేయడం ఏమనగా పులివెందులలో కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇబ్బంది పడకుండా మునిసిపల్ ఆఫీసు నందు మునిసిపల్ కమిషనర్ అత్యవసర కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, భారీ వర్షాల వలన ప్రజలు వారి ఫిర్యాదులను క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లకు ఫిర్యాదు చేసిన యెడల తక్షణమే కంట్రోల్ రూమ్ సిబ్బంది ఫిర్యాదులకు స్పందించి తగు సహాయ సహకారములు అందించబడును. అత్యవసర సేవల కోసం కంట్రోల్ రూమ్ నెంబర్లు: కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 7093917530, కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08568-295020. ప్రజలు ఎలాంటి ప్రమాదం, సమస్య లేదా అనుకోని పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు వెంటనే ఈ నెంబర్లను సంప్రదించి సహాయం పొందగలరు. మునిసిపాలిటీ సిబ్బంది. సహాయ యంత్రాంగం నిరంతరం పనిచేస్తూ ఈ విపత్తు సమయములో సేవలను అందిస్తారు. అత్యవసర సేవలలో జెసిబి, స్కై లిఫ్ట్ ల్యాడర్, పంపు ఆపరేటర్లు మరియు ఇతర విపత్తు నిర్వహణ సిబ్బంది అందుబాటులో ఉందురు. లోతట్టు ప్రాంత అప్రమత్తంగా ఉండి మునిసిపాలిటీ వారి సూచనలను పాటించవలేనని కోరుతున్నాము. కంట్రోల్ రూమ్ సేవలను సద్వినియోగము చేసుకోవలసినదిగా కోరడమైనది.

# అట్లూరు మండలంలో 'పల్లె పండుగ' ప్రారంభం



అట్లూరు, మేజర్న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో దేశానికి పల్లెలు పట్టుకొమ్మలు లాంటివి గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది ఇదే నినాదంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది అందులో భాగంగా గ్రామాలలో ఎన్నో ఏళ్ల నుండి పెండింగ్లో ఉన్న పనులను , సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుడు తోంది అందులో భాగంగా అట్లూరు మండల పరిధిలోని కమలకూరు, మన్యం వారి పల్లి, మాడపూరు గ్రామపంచాయతీలలో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వ హించారు ఆరు సిసి రోడ్డు పనులను నాలుగు గోకులాలు 50 లక్షల 52 వేల రూపాయల పనులకు అట్లూరు మండల ఎంపీడీవో భాస్కర్ బాబు, ఏపీఓ జయ చంద్రబాబు శంకుస్థాపన చేశారు. గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమాన్ని ఆహ్లా దకరమైన వాతావరణంలో నిర్వహించినట్లు ఎంపీడీవో భాస్కర్ బాబు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది , సర్పంచ్లు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కృషితో చెరువులకు నీరు మళ్లింపు

## మాజీ ఉప మండల అధ్యక్షుడు వాసుదేవారెడ్డి

కమలాపురం, మేజర్న్యూస్ : ప్రజలకు రైతులకు సాగు తాగు నీటికై పాపాగ్ని నది నుంచి కమలాపురం చదిపిరాల చెరువులకు నీటిని మళ్లిస్తున్నామని మాజీ ఉప మండల అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి రెడ్డి తెలిపారు ఆదివారం మండల పరిధిలోని లేటపల్లె గ్రామ సమీపంలో ఉన్న పాపాగ్ని నది నుంచి చదిపిరాల కమలాపురం చెరువుకు కట్టుకొమ్మ ద్వారా నీటిని మళ్ళించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జి పుత్త నరసింహారెడ్డి ఆయన తనయుడు కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆర్థిక సహకారంతో కమలాపురం చదిపిరాల గ్రామాల ప్రజలకు త్రాగు సాగునీటికై పాపాగ్ని నది నుంచి కట్టుకొమ్ము ద్వారా యంత్రాల సహాయంతో నీటిని మళ్ళిస్తున్నామన్నారు గత పది రోజుల క్రితం జిఎన్ఎస్ కాలవ ద్వారా మొయిలచెరువు గ్రామం నుంచి వంక ద్వారా విఎన్ పల్లి మండలం అనిమెల గ్రామ సమీపంలో వంక ద్వారా పాపాగ్నదికి నీరుని విడుదల చేసిన విషయం తెలిసినదే ఆ నీరు పాపాగ్ని ద్వారా వృధాగా పోతుంది ఈ విషయం గ్రహించిన పుత్తా నరసింహారెడ్డి పుత్త కృష్ణ చైతన్య రెడ్డి ఆర్థిక సహాయంతో జెసిపిలతో పాపాగ్ని లో వృధాగా పోతున్న నీరును కట్టవలు వేసి కట్టుకొమ్మకు నీరు విడుదల చేశామన్నారు దీంతో కమలాపురం చదిపిరాల చెరువు కింద దాదాపు 2000 ఎకరాలు సాగులోకి వస్తుంది అదేవిధంగా చదిపిరాల గొల్లపల్లి కమలాపురం గోపులాపురం మీరాపురం తదితర గ్రామాలకు త్రాగునీరు కూడా పుష్కలంగా ఉంటుంది ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం మేరకు పుత్త కుటుంబ సభ్యులు ప్రజాసేవ ధ్యేయంగా పనిచేస్తున్నారు రెండు చెరువులకు నీరు అందిస్తే రైతుల పంట సాగుకు - ప్రజల త్రాగు నీటి కోసం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు చదిపిరాల కమలాపురం చెరువులకు నీరు వస్తుందంటే వారి కృషి ఫలితమే




అన్నారు ఈ రోజు చెరువులకు నీరు కట్ట వేస్తున్నాము ఈ ప్రాంతం లోని రైతులు - చుట్టూ పక్కల బోరళ్లకు - నీరు లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో - పాపగ్ని నీరు మల్లించి - తిరిగి చెప్పిన మాట ప్రకారం - రైతుల కు ఉపయోగపడుతున్నారు - అని వారు ఆనందంతో కేరింతాలు కొడుతున్నారు - అని వివరించారు ఇంతవరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతులు ప్రజల కష్టాలను గుర్తించి వారు అడగకముందే స్పందించి ప్రజాసేవ ధ్యేయంగా పని చేస్తున్నారని తెలిపారు పుత్త కుటుంబం మాట ఇచ్చిందంటే నెరవేస్తుందని ఇదే నిదర్శనమని వారు తెలిపారు అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజాసేవ ధ్యేయంగా పుత్తా కుటుంబం చేస్తుందని వారు తెలిపారు కమలాపురం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి కృషి చేస్తున్నారని అందుకు ఆయనకు అండగా ప్రజలందరూ నిలవాలని వారు తెలిపారు.

# నూతన మద్యం పాలసీ 2024-2026 లాటరీ ప్రక్రియ విధానం పూర్తి

## జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి




కడప, మేజర్న్యూస్: జిల్లాలో నూతన మద్యం పాలసీ 2024-2026 లాటరీ పద్దతిలో నిర్వహించచడం జరిగిందని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. సోమవారం స్థానిక జడ్పి సమావేశ మందిరంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సమక్షంలో నూతన మద్యం పాలసీ 2024-2026 లాటరీ ప్రక్రియ విధానం నిర్వహించచడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన మద్యం పాలసీ 2024-2026 లాటరీ విధానం ప్రక్రియను జిల్లాలో పూర్తి పారదర్శకతతో నిర్వహించచడం జరిగిందని అన్నారు. నూతన మద్యం పాలసీ 2024-2026 లాటరీ విధానం ప్రక్రియను స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 2 కౌంటర్లు ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన ఏర్పాట్లు తో పకడ్బందీగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణం లో నిర్వహించచడం జరిగిందని సదరు నివేదికను ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు. ఈ లాటరీ ప్రక్రియ కు జడ్పి కార్యాలయం ఆవరణలో అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చేయడం జరిగిందన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ లు నూతన మద్యం పాలసీ 2024-2026 లాటరీ విధానం ప్రక్రియను ప్రారంభించి నిర్వహించారు. నూతన మద్యం పాలసీ 2024-2026 మేరకు జిల్లాలో 139 మద్యం దుకాణాలకు (కడప జిల్లాలో ఎక్సైజ్ స్టేషన్ ల వారీగా దుకాణాల వివరాలు కడప స్టేషన్-30, సిద్ధవటం స్టేషన్-8, ఎర్రగుంట్ల స్టేషన్-14, జమ్మలమడుగు స్టేషన్-14, ప్రొద్దుటూరు స్టేషన్-19, పులివెందుల స్టేషన్-16, ముద్దనూరు స్టేషన్-7, మైదుకూరు స్టేషన్-16, బద్వేలు స్టేషన్-15 ఉన్నాయి అని సంబంధించి జిల్లాలో మొత్తం-139 ఉన్నాయన్నారు.) అందుకు 3257 మంది దరకాస్తూ చేసుకున్నారని, 139 మద్యం దుకాణాలకు 139 మందిని లాటరీ ప్రక్రియ విధానం ద్వారా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తోపాటు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ జయరాజు, అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ రవికుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ ఆఫీసర్ వినోద్ కుమార్ నాయక్, కడప ఎక్సైజ్ సి ఐ కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.